# విద్య వ్యాపారమా..? భవిష్యత్ నిర్మాణమా..?

బడ్జెట్ పాఠశాలల మనుగడపై పెరుగుతున్న ఆందోళన
కార్పొరేట్ విద్య వైపు పెరుగుతున్న ఆకర్షణ
సామాజిక హోదా కోసం అధిక ఫీజుల పాఠశాలల ఎంపిక
విద్యార్థుల కొరతతో బడ్జెట్ పాఠశాలల మనుగడ సంక్షోభంలో
ప్రభుత్వ పాఠశాలల్లో మార్పులు వచ్చినా ప్రజల్లో నమ్మకం లోపం
ఫీజుల నియంత్రణ, సమాన విద్యా విధానంపై పెరుగుతున్న డిమాండ్
విద్య హక్కుగా ఉండాలే గానీ వ్యాపారంగా మారకూడదనే అభిప్రాయాలు
గంగవరం రామకృష్ణా రెడ్డి.జర్నలిస్ట్

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా**

ప్రస్తుతం విద్యా రంగంలో చోటుచేసుకుంటున్న మార్పులు ఆందోళన కలిగిస్తున్నాయి. ఒకప్పుడు విద్యను జ్ఞాన సంపాదనకు సాధనంగా భావించిన సమాజం, నేడు దానిని సామాజిక హోదా, ఆర్థిక స్థితిని ప్రతిబింబించే అంశంగా చూస్తున్న పరిస్థితి ఏర్పడింది. విద్యార్థి భవిష్యత్తు, బోధన నాణ్యత కంటే పాఠశాల పేరు, భవనం, ప్రచారం, ఫీజుల స్థాయి వంటి అంశాలకే ఎక్కువ ప్రాధాన్యం లభిస్తోంది.

సామాజిక ఒత్తిళ్లు, చుట్టుపక్కల వారి అభిప్రాయాలు, ప్రతిష్ఠాపరమైన ఆలోచనలతో అనేక మంది తల్లిదండ్రులు తమ ఆర్థిక స్థోమతకు మించి ఖర్చు చేస్తూ పిల్లలను కార్పొరేట్ పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. కొందరు అప్పులు చేస్తుండగా, మరికొందరు ఆస్తులు విక్రయించి సైతం ఖరీదైన విద్యను ఎంచుకుంటున్నారు. అయితే పెరుగుతున్న ఫీజులు, అదనపు ఖర్చులు కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయి.

మరోవైపు, తక్కువ ఫీజులతో విద్య అందిస్తున్న బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. పరిమిత వనరులతోనూ నాణ్యమైన విద్య అందించేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ సరైన ఆదరణ లేక అనేక పాఠశాలలు మనుగడ కోసం పోరాడుతున్నాయి. ఉపాధ్యాయులకు తగిన వేతనాలు చెల్లించలేని పరిస్థితులు కూడా నెలకొంటున్నాయి.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, డిజిటల్ తరగతులు, ఇంగ్లీష్ మాధ్యమం వంటి అనేక సంస్కరణలు అమలవుతున్నప్పటికీ ప్రజల్లో పూర్తి స్థాయి నమ్మకం పెరగడం లేదు. ఫలితంగా ప్రభుత్వ పాఠశాలలు, బడ్జెట్ పాఠశాలలు రెండూ సవాళ్లను ఎదుర్కొంటున్నాయి.




విద్యను పూర్తిస్థాయి వ్యాపారంగా మార్చే ధోరణిని నియంత్రించాల్సిన అవసరం ఉందని విద్యావేత్తలు, మేధావులు అభిప్రాయపడుతున్నారు. కార్పొరేట్ పాఠశాలల ఫీజులపై సమర్థవంతమైన నియంత్రణతో పాటు బడ్జెట్ పాఠశాలలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు, మౌలిక వసతుల అభివృద్ధికి సహకారం అందించాలని సూచిస్తున్నారు.

ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ అనే తేడా లేకుండా అన్ని పాఠశాలల్లో సమాన విద్యా ప్రమాణాలు అమలు చేయాలని, విద్యార్థుల భవిష్యత్తే కేంద్ర బిందువుగా విద్యా విధానాలు రూపుదిద్దుకోవాలని పలువురు కోరుతున్నారు. విద్య హక్కుగా అందరికీ చేరాలే గానీ, ఆర్థిక స్థోమత ఆధారంగా విభజించబడే పరిస్థితి రాకూడదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ మండల అధ్యక్షుడు జోగయ్య



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

వెల్దండ మండల కేంద్రంలోనీ చొక్కన్నపల్లి గ్రామ పంచాయతీ కి చెందిన సిర్సనగండ్ల చెన్నమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య మృతురాలి నివాసానికి చేరుకొని మృతదేహానికి పూలమాలతో నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 5,000 వేల రూపాయలను అందజేశారు.కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గోపిరెడ్డి రాఘవరెడ్డి, మాజీ ఎంపీటీసీ చలిచీమల నిరంజన్, మాజీ వార్డు సభ్యులు తాండ్ర శేఖర్, బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొమ్ము నాగయ్య, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జంగిలి రవికుమార్, జంగిలి ప్రవీణ్, కర్నేకంటి వెంకటయ్య, మావిళ్ళ గణేష్, ఈదులపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటాం



**ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ఎస్ జిల్ల నాయకులు గణేష్ రావు**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

వంగూర్ మండల కేంద్రానికి చెందిన బండపల్లి లక్ష్మయ్య కుమారుడు బండపల్లి బాల్ రాజు(26), మరియు బండపల్లి కాశీం కుమారుడు బండపల్లి ప్రవీణ్ (24)ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది.విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ సర్పంచ్ వేనేపల్లి గణేశ్ రావు మరియు మాజీ సర్పంచ్ అక్కి లావణ్యఎల్లాగౌడ్ మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ,ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబాన్ని పరామర్శించి రెండు కుటుంబలకు 8,000 రూపాయల చొప్పున 16,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, గ్రామ ఉప సర్పంచ్ బండపల్లి భాస్కర్, సిపియం పార్టీ మాజీ ఉప సర్పంచ్ బండపల్లి శివరాములు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బండపల్లి జంగయ్య, వార్డ్ మెంబర్లు సుమన్ ,అక్కి మురళీ, నారమోని జంగయ్య, బండపల్లి శివకుమార్, లట్టుపల్లి మురళి, దామోదర్, బాషమోని కృష్ణ, ఎల్లికంటి మురళి, అయినాల రమేష్, లట్టుపల్ నిరంజన్, శ్రీశైలం, బుచ్చి రాములు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణానికి 25 వేల విరాళం అందజేతా



**సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆశాదీప్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండపల్లి మండలంలోని గట్టు ఇప్పలపల్లి గ్రామంలో ఉన్న శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయ పునర్నిర్మాణ పనులకు తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు, కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, తాండ్ర గ్రామ సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి తన వంతు సహాయంగా రూ.25,000 విరాళం అందజేశారు. ఆలయ అభివృద్ధి మరియు పునర్నిర్మాణ కార్యక్రమాలకు సహకరించడం ప్రతి భక్తుని బాధ్యత అని భావించిన ఆశాదీప్ రెడ్డి అన్నారు భక్తి శ్రద్ధలతో ఈ విరాళాన్ని అందజేసినట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఆయన చేసిన ఈ దాతృత్వాన్ని గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, దేవాలయ పునర్నిర్మాణానికి ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించిన ఆశాదీప్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులపై శ్రీ ఆంజనేయస్వామి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. గ్రామాభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలు మరియు ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుండే ఆశాదీప్ రెడ్డి చేసిన ఈ సహాయం ఇతరులకు కూడా స్ఫూర్తిదాయకమని గ్రామస్థులు పేర్కొన్నారు.

## సింగరేణిలో జరిగిన 1600 కోట్ల భారీ కుంభకోణం పై వెంటనే విచారణ జరపాలి

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి కేటీఆర్ లేఖ**

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాసారు. సింగరేణిలో జరిగిన 1600 కోట్ల భారీ కుంభకోణం పై వెంటనే విచారణ జరపాలని కోరారు. సింగరేణి సంస్థ ప్రకటించిన నిల్వలనుంచి సుమారు 40 లక్షల టన్నుల బొగ్గు ఎలా మాయమైంది ? తాజాగా 1600 కోట్ల బొగ్గును రేవంత్ రెడ్డి మాయం చేశారు. స్టాక్ యార్డుల్లో ఉండాల్సిన బొగ్గును అప్పనంగా అమ్ముకున్నారు. 1600 కోట్ల విలువ చేసే బొగ్గు ఏమైందో వెంటనే తేల్చాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి వరుస కుంభకోణాలకు కేరాఫ్ గా మారింది. నైని కుంభకోణం నుంచి మొదలుకొని? వందల అక్రమాల విషయంలో కేంద్రం నుంచి స్పందన

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**సమతా గ్రంథాలయ ఆవరణలో మొక్కలు నాటిన నిర్వాహకులు**

**అగ్నిధార న్యూస్,( రామగుండం):**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలోని సమతా గ్రంథాలయ ఆవరణలో గురువారం మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమతా గ్రంథాలయ నిర్వాహకులు దుర్గం ప్రమీల, నగేష్ తమ కూతురు జోష్ణ శ్రీ చేత మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పుల నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణ అత్యంత అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. మొక్కలు మనకు ప్రాణవాయువును అందించడంతో పాటు ప్రకృతి సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే చెట్ల పెంపకాన్ని ఉద్యమంగా చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం పెరిగినప్పుడే సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత..!

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్**

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని మొక్కలు నాటడంతో పాటు వాటికి నీరుపోసి సంరక్షణ చేయాలన్నారు. కమాన్ పూర్ మండలం పేరపల్లి గ్రామంలో "ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని" పురస్కరించుకొని శుక్రవారం సర్పంచ్ బొంగోని సదయ్య గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించి మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని క్రమంగా తగ్గించుకోవడం, కలుషిత నీరు, ముఖ్యంగా వరి కొయ్యలకు నిప్పు పెట్టడం వలన కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొంగోని సదయ్యతో పాటు ఉప సర్పంచ్ ,వార్డ్ సభ్యులు, గ్రామ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, ఆశ, అంగన్వాడి టీచర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



## పార్టీలకతీతంగా గ్రామాభివృద్ధికి సహకరించాలి



**గ్రామ సర్పంచ్ మాణిక్యమ్మ**

**అగ్నిధారన్యూస్ మహమ్మదాబాద్:**

శుక్రవారం గాధిర్యాల్ గ్రామానికి నూతనంగా పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఆహ్వానం పలికారు. ఇంతకుముందు ఇక్కడ పనిచేసిన హాజీ కోయిలకొండ మండలం లింగుపల్లికి బదిలీపై వెళ్లడంతో హన్వాడ మండల్ రామన్నపల్లి లో విధులు నిర్వహిస్తున్న కృష్ణవేణి బదిలీపై గాదిరాళ్లకు వచ్చారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్తులందరూ పార్టీలకతీతంగా అలాగే పంచాయతీ కార్యదర్శి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. నూతన బాధ్యతలు చేపట్టిన పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ గ్రామస్తులు అందరూ పార్టీలకతీతంగా గ్రామాభివృద్ధికి చేయాలని అలాగే అందరం ఐక్యమత్యంతో గ్రామాభివృద్ధికి సహకరించాలని తనవంతుగా గ్రామఅభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలోనాయకులు వెంకట్ రామ్రెడ్డి, పుట్టిశంకరయ్య, బద్దికే బాలయ్య, ఈడికి అంజిలయ్య, చౌదరి శ్రీనివాసులు, శీలం హనుమయ్య, గోపాల్ రెడ్డి, గండీటిచంద్రయ్య,సాయిలు, హనుమంతు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబ ఒంటరి మహిళలకు చేయూత

**ఆర్థిక సహాయం అందజేసిన ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు పాపి శెట్టి రాము**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి మున్సిపాల్టీ లోని 18 వ వార్డు కి చెందిన మ్యగారి పద్మ ఒంటరి మహిళ తో పాటు నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో ఆర్థిక పరిస్థితుల వలన వారి కుటుంబశీ ఇబ్బందులతో బాధపడుతున్న విషయం స్థానిక ఆర్యవైశ్య సంఘం నాయకుల ద్వారా తెలుసుకున్న ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు సామాజికవేత్త, ఆమనగల్లు కౌన్సిలర్ పాపిశెట్టి రాము 10,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్థిక సహాయం అందజేసిన పాపి శెట్టి రాము కి పద్మ కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో, ఆర్యవైశ్య మహాసభ జిల్లా నాయకుడు దాచేపల్లి శ్రీనివాస్, చిగుల్లపల్లి శ్రీధర్, ఆకారపు శివ, పోల నరేష్, పాండు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



